

# మనం

## కరీంనగర్

జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్

మంగళవారం | 8 | ఆగస్టు | 2023 | పేజీలు : 9


# రోడ్లన్నీ బురద మయం

## పట్టించుకోని అధికారులపై గ్రామస్తుల ఆగ్రహం

### క్రీడాప్రాంగణానికి ఎలా వెళ్లేది?





వీణవంక-ఆగస్టు07 (మనంన్యూస్) : మండలంలోని బొంతుపల్లి గ్రామంలో గల వాటర్‌ప్లాంట్ నుంచి ఎలుబాక గ్రామం వరకు సుమారు 1100 వందల మీటర్ల పొడవైన రోడ్డు ఉందని, 2012 సంవత్సరంలో మొట్టమొదటిసారిగా మట్టి రోడ్డు వేయడం జరిగిందని గ్రామస్తులు పేర్కొన్నారు. బంజరుకుంట, శనిగకుంట మత్తడి దొర్లితే ఈ రోడ్డు దాటుకొని వాగులోకి వరద నీరు చేరుతుందని, గత పది రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు వరద వల్ల పైపులు సైతం కొట్టుకుపోయాయని, ఇట్టి రోడ్డుకు స్లాబ్ కల్వర్టు, మొరం పోసి రోడ్డును చదును చేయాలని ఈ రోడ్డు వెంబడి వెళ్లే రైతులు కోరారు. ఈ బురుద రోడ్డు వెంట పొలాలకు ఎరువులు తీసుకెళ్లాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామన్నారు. అలాగే గ్రామంలో మూడు మట్టి రోడ్లు ఉన్నాయని మొరం పోసి రోడ్లను బాగు చేయాలని అధికారులను కోరారు. క్రీడాప్రాంగాణానికి వెళ్లాలనుకునే యువత ,పిల్లలు ఈ బురద రోడ్డులో వెళ్లాలంటే జంకుతున్నారని, ఇకనైనా అధికారులు దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మతు చేయాలని డిమాండ్ చేశారు.

# పద్మశాలి కుల బంధువుల ఆత్మీయ సమ్మేళనం

## పద్మశాలి కులభాందవులకు విందు మహోత్సవాన్ని ఏర్పాటు చేసిన - దాసరి ఉష

2 లో



# రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే

## కర్ణాటక తరహా ఫలితాలు దేశమంతా రానున్నాయి

### ఎఐసిసి కార్యదర్శి క్రిస్టోఫర్ తిలక్

కరీంనగర్, ఆగస్టు 7 (మనం న్యూస్)ః కేంద్రంతో పాటు తెలంగాణాలోనూ రాబోయేవి కాంగ్రెస్ ప్రభుత్వాలేనని ఎఐసిసి కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి క్రిస్టోఫర్ తిలక్ అన్నారు. ఇటీవల కర్ణాటక రాష్ట్రంలో వచ్చిన తరహాలోనే దేశమంతా ఫలితాలు రానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు. సోమవారం నగరంలోని ఇందిరా గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గస్థాయి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనంతరం మాజీ పార్లమెంట్ సభ్యులు పొన్నం ప్రభాకర్, కరీంనగర్ డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, రాజన్న సిరిసిల్ల డిసిసి అధ్యక్షులు ఆది శ్రీనివాస్ తదితర నాయకులతో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా తిలక్ మాట్లాడుతూ తెలంగాణలో సచివాలయం లాంటి కట్టడాలను కూల్చి, పునర్నిర్మాణం పేరుతో కల్వకుంట్ల కుటుంబం కోట్ల రూపాయలు దోచుకు న్నారని ఆరోపించారు. కెసిఆర్ గత ఎన్నికల హామీల్లో భాగంగా దళిత ముఖ్య మంత్రిని చేస్తానని, కేజీ టు పీజీ ఉచిత విద్య అందిస్తానని, డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇస్తామని, లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి తెలంగాణ సమాజాన్ని మోసం చేశారన్నారు. కాళేశ్వరం నిర్మాణం పేరుతో కోట్ల రూపాయలు దండుకొని ప్రాజెక్టును ఏటీఎంలా మార్చుకున్నారని వ్యాఖ్యానిం చారు. ఇక దేశమంతా కర్ణాటక తరహా కాంగ్రెస్ పార్టీ ప్రభంజనం ప్రారంభం కానుందని, ఇందు కోసం అఖిల భారత కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యాచరణ రూపొందించడంలో అధిష్టానం నిమగ్నమై ఉందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీని కేంద్రంలో, రాష్ట్రంలో అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గ స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశాన్ని నిర్వహించుకొని




కార్యాచరణ రూపొందించడం కార్యక్రమాలు చేపట్టడం తదితర అంశాలపై చర్చించినట్లు తెలిపారు. మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ రాహుల్ గాంధీ పార్లమెంట్ సభ్యత్వం పునరుద్ధరించడం ప్రజా స్వామ్య విజయమని, దీంతో బిజెపి ప్రభుత్వం అనుసరిస్తోన్న కుట్ర పూరిత విధానాలు ప్రజలకు తేటతెల్లమైనాయన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా నియంతృత్వంగా పనిచేస్తే ఇలాంటి పరిణామాలు ఎదురవుతాయని భారతీయ జనతా పార్టీ గమనించాలని సూచించారు. ఈ సమావేశంలో కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జి దొమ్మాటి సాంబయ్య, మాజీ ఎమ్మెల్యే అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు మేడిపల్లి సత్యం, బల్మూరు వెంకట్, కేకే మహేందర్ రెడ్డి, కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి, మేనేని రోహిత్ రావు, సంగీతం శ్రీనివాస్, చీటీ ఉమేష్ రావు, పడాల రాహుల్, పులి ఆంజనేయులు గౌడ్, పత్తి కృష్ణారెడ్డి, మడుపు మోహన్, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కర్ర సత్య ప్రసన్న రెడ్డి, నాయకులు శ్రావణ్ నాయక్, కొరివి అరుణ్ కుమార్, వైద్యుల అంజన్ కుమార్, సమద్ నవాబ్, రహమతుస్సేన్, చర్ల పద్మ, వెన్న రాజమల్లయ్య, మల్యాల సుజిత్ కుమార్, అబ్దుల్ రహమాన్, ఎస్ఏ మోసిన్, నాగుల సత్యనారాయణ గౌడ్, నాగం కుమార్, స్వామి రెడ్డి, మొరంపల్లి రమణారెడ్డి, కుర్ర పోచయ్య, సయ్యద్ అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# పద్మశాలి కుల బంధువుల ఆత్మీయ సమ్మేళనం

సుల్తానాబాద్,ఆగస్టు 07 మనం న్యూస్ : సుల్తానాబాద్ పట్టణంలోని సాయిరాం గార్డెన్ నందు జాతీయ చేనేతదినోత్సవం సందర్భంగా పద్మశాలి కుల బాంధవులందరికీ దాసరి ఉష సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. మొదటగా మార్కండేయ స్వామి,కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటాలకు కుల బాంధవులతో కలిసి పూలమాలవేసి అనంతరం దాసరి ఉష మాట్లాడుతూ మన నియోజకవర్గంలో ఎన్నో పద్మశాలి కుటుంబాల ఒకరితో సంబంధం లేకుండా ఎన్నో కుటుంబాలు జీవితాన్ని గడిపేస్తున్నారని, వారందరినీ ఏకం చేసి మన బలంగా ఉన్నామని చూపియడం కోసమే ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేసినట్లు,అదేవిధంగా ప్రజలకు సేవ చేయాలనే ఒక ఉద్దేశంతో మీ ముందుకు వచ్చి ఎన్నో మంచి కార్యక్రమం చేస్తూ ప్రజల మన్ననలను పొందుతూ,మీరు ఆశీర్వదిస్తే రానున్న రోజుల్లో ఎన్నో కార్యక్రమాలను చేయడానికి సిద్ధంగా ఉన్నానని,రాజకీయంగా పద్మశాలి నుండి






ఒక ఎమ్మెల్యే కూడా లేకపోవడం చాలా దారుణమైన విషయమని ఇకపైనా మన పద్మశాలిలు అందరు ఐక్యతగా ఉండాలని అన్నారు. అనంతరం కేక్ కట్ చేసి,దాసరి ఉష చిరు కానుకలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కొక్కుల భాస్కర్,వలస నీలయ్య,ఓడ్నాల శ్రీనివాస్,సభానీ రాజకుమార్,దాసరి హనుమయ్య,చిప్ప రమేష్,ఇప్పనపల్లి చంద్రమౌళి,గజ్జల సాయిలు,పర్ష శ్రీనివాస్,పర్ష సతీష్,వేముల శ్రీనివాస్,బూర సత్యనారాయణ,మడక బాపన్న,దాసరి తిరుపతి,మెరుగు పాపన్న,గోలి సుధాకర్,బుద్ధల నారాయణ,సిరిపురం కొమురయ్య,వెంగళ కొమురయ్య,గోలి రమేష్,కళ్యాణం మహేష్,తదితరులు పాల్గొన్నారు.

## గృహలక్ష్మీ పథకం గడువు పెంచాలి

### బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి శ్రీనివాస్ వినతి



పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): గృహలక్ష్మీ పథకము గడువు పెంచాలని అలాగే ఇంటి స్థలం కుటుంబంలో ఎవరి పేరున ఉన్నా పథకం అమలు పర్చాలని సోమవారం బీజేపీ నాయకుడు వెల్లంపల్లి శ్రీనివాస్ అదనపు కలెక్టర్ శ్యాంప్రసాద్‌కు వినతి పత్రం సమర్పించారు. తెలంగాణ సీఎం గత ఎన్నికలకు ముందు అర్హులైన వారందరికి డబుల్‌బెడ్‌రూం ఇస్తానని ఇవ్వలేదని, ఇంటి స్థలం ఉన్న ప్రతి నిరుపేద కుటుంబానికి ఇల్లు కట్టుకునేందుకు రూ.5లక్షలు ఇస్తామని చెప్పిన సీఎం ఇప్పుడు గృహలక్ష్మీ పథకం ద్వారా 3లక్షలు చేశారని అన్నారు. ఎన్నికలు ఉన్నందున హడావిడిగా గృహలక్ష్మీ అనే పేరుతో పథకం తయారుచేసి ఈనెల 5నుండి 10తేదీ వరకు గడువును మాత్రమే ఇచ్చారని ఆగడువును పెంచాలని అన్నారు. దరఖాస్తు దారుడు కుల, ఆదాయ సర్టిఫికెట్లు పొందుపర్చాలని చెప్పడంతో గడువులేకుండా ఐదు రోజులు మాత్రమే పెట్టి సర్టిఫికెట్లు తయారు చేసే లోపు గడువు ముగుస్తుందని ఆగడువును పెంచాలని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి వెల్లంపల్లి శ్రీనివాస్ ఆవినతో పేర్కొన్నారు.

## పోస్టాఫీసుల్లో జాతీయ జెండాల విక్రయం

### సబ్ డివిజన్ ఇన్స్‌పెక్టర్ నరేష్

గోదావరిఖని,ఆగష్టు 7 (మనం న్యూస్): అజాదికా అమృత్ మహోత్సవంలో భాగంగా తపాలా శాఖ ఆధ్వర్యంలో ప్రతి పోస్టాఫీసులో జాతీయ జెండాలను విక్రయించనున్నట్లు సోమవారం గోదావరిఖని పోస్టల్ సబ్ డివిజనల్ ఇన్స్‌పెక్టర్ నరేష్ అరికాల ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ జెండా కావాల్సిన వారు పోస్టు మాస్టర్, పోస్టు మ్యాన్ ద్వారా గానీ, పోస్టాఫీసులో గానీ 25 రూపాయలు చెల్లించాల్సి ఉంటుందన్నారు. డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు.ఈపోస్టఆఫీస్.జీఓవి.ఐఎన్ వెబ్ సైట్ ద్వారా ఈ నెల 12 వరకు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకోవచ్చని తెలిపారు. ఆన్ లైన్లో బుకింగ్ చేసుకున్న వారికి పోస్టుమాన్ ద్వారా జెండాను ఇంటికి డెలివరీ చేస్తామని ఆయన తెలిపారు.సంస్థలు,విద్యాలయాలు, కార్యాలయాలకు ఎక్కువ మొత్తంలో జెండాలు అవసరం ఉన్న వారు పోస్టాఫీసులో సంప్రదించాలని సూచించారు.

## ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కుల పంపిణీ

### రైతు బంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి




ముత్తారం,ఆగస్టు 07 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని లక్కారం గ్రామానికి చెందిన బాధితులు అనారోగ్యంతో బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది ముఖ్యమంత్రి సహాయ నిధి కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను బిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు సోమవారం మాజీ ఎంపీపీ రైతుబంధు సమితి మండల అధ్యక్షుడు అత్తే చంద్రమౌళి లబ్ధిదారులకు ఎంబడి మొగిలి 30000,బర్ల కొమురయ్య 17,500, కూరాకుల లక్ష్మీ 16000 చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అగ్గిమల్ల సతీష్,గడ్డం సదన్,బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు మాదాసి రమేష్,వార్డు సభ్యులు చిలివేరి నరేష్,కాసు సదన్,పంజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి గృహలక్ష్మీ పథకానికి దరఖాస్తు చేసుకోగలరు

### ముత్తారం నయాబ్ తహసీల్దార్ ఉదయ్ కుమార్

ముత్తారం,ఆగస్టు 07 మనం న్యూస్ : ముత్తారం మండలంలోని ప్రజలకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన గృహలక్ష్మీ పథకము లో భాగముగా అర్హులను గుర్తించి లబ్ధిదారుల జాబితా సమర్పించుటకు ముత్తారం నయాబ్ తహసీల్దార్ కసరత్తు చేపట్టారు. పథకమునకు నివాస స్థలం ఉండి ఇల్లు లేని బలహీన వర్గాలకు చెందినవారు ,ఆహార భద్రత కార్డ్ కలిగి ఉండి,జీవో నెం.59 లో లబ్ధిపొందని వారు గృహలక్ష్మీ పథకమునకు అర్హులు గృహలక్ష్మీ పథకమునకు దరఖాస్తులు స్వీకరణ తేది 08.08.2023 నుండి తేది 10.08.2023 స్వీకరింబబడును (సమయము 10.30 ఎఎం నుండి 5.00 పిఎం వరకు) దరఖాస్తులు స్వీకరించు స్థలము : ముత్తారం తహశీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించబడును.దరఖాస్తు వెంట 1 ఖాళీస్థలము యొక్క హక్కు పత్రాలు 2.రేషన్ కార్డు,3 ఆధార్ కార్డు,4 ఆదాయ ధృవీకరణ పత్రం ,5 కుల ధృవీకరణ పత్రం,మొదలైన ధృవీకరణ పత్రాలు యొక్క జిరాక్స్ ప్రతులు దరఖాస్తు వెంట జతపరిచి సమర్పించగలరు. సమర్పించిన దరఖాస్తుల పై తేది.20.08.2023 నుండి విచారణ జరిపి 25.08.2023 నాడు ఇళ్ళ మంజూరి జాబితా ప్రకటించబడును.కావున పై అర్హతలు కలిగిన వారుపై తేదిలలో పైన చేపించిన సమయం,స్థలాలలో దరఖాస్తు చేసుకునటకు ముత్తారం నయాబ్ తహసీల్దార్ ఉదయ్ కోరారు.

## వేములవాడలో పశువుల పేడతో బయోగ్యాస్ ఆధారిత విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్

### - కెటిఆర్ చేతుల మీదుగా నేడు ప్రారంభం

వేములవాడ, ఆగస్ట్ 8 (మనం న్యూస్): స్థానిక తిప్పాపూర్‌లో వేములవాడ మున్సిపాలిటీ ఆధ్వర్యంలో ఆవు, కోడెల పేడ ఆధారిత బయోగ్యాస్ ఆధారిత ఎలక్ట్రికల్ ప్లాంట్ నిర్మాణం పూర్తయి ప్రారంభానికి సిద్ధమైంది. ఈ ప్లాంటును బుధవారం మంత్రి కెటిఆర్ ప్రారంభించనున్నారు. కెటిఆర్ మార్గదర్శనం మేరకు శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయం నిధులు రూ.31 లక్షల 60 వేలతో ఈ ప్రాజెక్టు నిర్మించారు. ఆలయ ఆధ్వర్యంలో ఏర్పాటు చేస్తున్న మొట్ట మొదటి ఆవు పేడ ఆధారిత బయోగ్యాస్ ఆధారిత ఎలక్ట్రికల్ ప్లాంట్ నిర్మాణ పనులు 3 నెలల క్రితం క్రితం ప్రారంభం అయ్యాయి. ఈ ప్లాంట్లో బయోగ్యాస్ ద్వారా విద్యుత్ ఉత్పత్తి చేసేందుకు రోజుకు 2.5 టన్నుల పశువుల పేడను వినియోగించనున్నారు. ఈ ప్లాంట్ నుంచి ఉత్పత్తయ్యే పర్యావరణ హిత గ్రీన్ ఎనర్జీ విద్యుత్ ను గోశాలను ఆనుకుని ఉన్న వేములవాడ ఏరియా ఆసుపత్రి తో పాటు ఆలయ ఎలక్ట్రిసిటీ అవసరాలను తీర్చనుంది. పశువుల పేడ ఆధారిత బయోగ్యాస్ ఆధారిత ఎలక్ట్రికల్ ప్లాంట్ ఇన్‌స్టాలేషన్ పనులను తమిళనాడు కు చెందిన సుందరం ఫాబ్ ప్రైవేట్ లిమిటెడ్ చూస్తుండగా పర్యవేక్షణ బాధ్యతలను వేములవాడ మున్సిపాలిటీ చూస్తుంది. ఈ ఎకో ఫ్రెండ్లీ ప్లాంట్ నిర్మాణం పూర్తయితే పక్కనే ఉన్న ఏరియా హాస్పిటల్ ఎలక్ట్రిసిటీ బిల్లులు గణనీయంగా తగ్గడమే కాకుండా ఆలయ అవసరాలకు కూడా గ్రీన్ ఎనర్జీ అందుబాటులోకి వస్తుంది.

## సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వాల్సిందే

### సమాచార హక్కు చట్టం కార్యకర్త జితేందర్‌రెడ్డి



వీణవంక- ఆగష్టు07(మనం న్యూస్): సమాచార హక్కు చట్టానికి ఎవరైనా ఏదైనా సమాచారం కోసం దరఖాస్తు చేసుకుంటే వారు ఆ సమాచారాన్ని ఇవ్వకపోతే ఆ ప్రజాసమాచార అధికారి ఇండియన్ పీనల్‌కోడ్ సెక్షన్స్ 166,167,217,218, 219,220,420, 406,407,,408 పరిధిలోకి వస్తారని, ఆ సెక్షన్ల ప్రకారం దరఖాస్తుదారుడికి సమాచారం అడిగితే అందుబాటులో లేదు, ఇవ్వము లాంటి నిర్లక్ష్యపు జవాబులు తెలుపరాదని, అలా చేసినవారిపై ఆయా సెక్షన్ల కింద కఠిన శిక్షలు విధించి జైలుకు పంపవచ్చని సమాచార హక్కు చట్టంలో సంక్షిప్తంగా పేర్కొనబడిందని మండలంలోని బొంతుపల్లి గ్రామానికి చెందిన సమాచార హక్కు చట్టం కార్యకర్త ,గ్రామ ఉపసర్పంచ్ చదువు జితేందర్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సమాచార నిబంధనలు ఉల్లంఘించినందుకు, చట్టాన్ని దుర్వినియోగం చేసినందుకు గాను పై సెక్షన్ ల ప్రకారం కేంద్ర,రాష్ట్ర కమిషనర్లు కూడా సమాచారం ఇవ్వని వారిని జైలుకు పంపవచ్చని చట్టంలో పేర్కొనబడిందని తెలిపారు.

# అర్హులందరికీ డబల్ బెడ్ రూంలు

## ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు



వేములవాడ, ఆగస్ట్ 7 (మనం న్యూస్): అర్హులైన ప్రతి ఒక్కరికీ డబల్ బెడ్ రూం అందజేస్తామని ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు హామీనిచ్చారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ మాధవి రాజు, కమిషనర్ అన్వేష్, కౌన్సిలర్లు పుర ప్రముఖులతో కలిసి గృహలక్ష్మి పథకంపై విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రమేష్ బాబు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణాలకు గత కొంత కాలం నుండి ప్రతి వారం అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేశామన్నారు. నియోజకవర్గంలో సుమారు 4వేల800 ఇండ్ల నిర్మాణాలకు అన్ని గ్రామాల నుండి దరఖాస్తు స్వీకరణ జరుగుతుందన్నారు. ఇల్లు లేని ప్రతి పేదవాడి సొంత ఇంటి కల తీర్చడమే సీఎం కేసీఆర్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గృహ లక్ష్మి పథకం ద్వారా సొంత ఇంటి కల నిజం చేయబోతున్న సీఎంకు ధన్యవాదాలు తెలిపారు.

## బోదకాల నిర్మూలనపై అవగాహన



రామకృష్ణాపూర్, ఆగష్టు 7 (మనం న్యూస్)ః క్యాతనపల్లి మున్సిపాలిటీ కార్యాలయంలో మాస్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ ఆధ్వర్యంలో భోధకాల నిర్మూలనపై సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మందమర్రి మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యురాలు మానస బోదకాల నివారణకు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకట నారాయణ, ఇంచార్జ్ సానిటరి ఇన్స్‌పెక్టర్ వసంత్, జూనియర్ అసిస్టెంట్ ప్రదీప్ కుమార్, కార్యాలయంచ మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## గద్దర్‌కు ఎమ్మెల్యే రమేష్ బాబు ఘన నివాళి



వేములవాడ, ఆగస్ట్ 7 (మనం న్యూస్): ప్రజా గాయకుడు, యుద్ధనౌక గద్దర్‌కు ఎమ్మెల్యే రమేష్ బాబు ఘన నివాళ్లు అర్పించారు. సోమవారం వేములవాడ మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రమేష్ బాబు మాట్లాడుతూ ఆరు దశాబ్దాలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేసిన గద్దర్ పరమపదించడం చాలా విచారకరమైన విషయమన్నారు. కళాత్మకమైన ఆట, పాటలతో గద్దర్ ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన వ్యక్తులలో ఒకరన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ప్రజలకు సేవ చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధవి, సెస్ డైరెక్టర్ నామాల ఉమ, మున్సిపల్ కమిషనర్ అవినాష్, కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

## గల్ఫ్ మృతుడు లక్ష్మణ్‌కు నివాలర్పించిన గోలి మోహన్



వేములవాడ, ఆగస్ట్ 7 (మనం న్యూస్)ః వేములవాడ నియోజకవర్గంలోని కోనరావుపేట మండలం నిజామాబాద్ గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మణ్ దుబాయిలో మరణించగా, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు డాక్టర్ గోలి మోహన్ సహకారంతో సోమవారం మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. ఈ సందర్భంగా లక్ష్మణ్ భౌతిక కాయానికి మోహన్ పూలమాలవేసి నివాళులర్పించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం తెలిపారు. అనంతరం మోహన్ మాట్లాడుతూ లక్ష్మణ్ మృతి బాధాకరమని, కుటుంబ సభ్యులకు తీరని లోటన్నారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రతిరోజు ఏదో ఒక ఊరిలో గల్ఫ్ నుండి మృతదేహాలు వస్తున్నాయని, లక్ష్మణ్ మృతదేహం రావడానికి తన వంతు కృషి మాత్రమే చేశానన్నారు. ప్రభుత్వం తరపున ఎన్ఆర్ఐ సెల్ అధికారి చిట్టిబాబు ద్వారా చొరవ తీసుకుని ఉచిత అంబులెన్స్‌ను సమకూర్చారన్నారు. అందుకు సహకరించిన తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో గల్ఫ్ బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ఒక మంచి పాలసీ రూపొందించి, వారి పిల్లల భవిష్యత్తుకు దారి చూపాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. అనంతరం దుబాయ్ లో చనిపోయిన జక్కుల లక్ష్మణ్ మృతదేహం గ్రామానికి తెప్పించడానికి కృషిచేసిన డాక్టర్ గోలి మోహన్ కి నిజామాబాద్ గ్రామస్తులు, బాధిత కుటుంబసభ్యులు గోలి మోహన్ కు కృతజ్ఞతలు తెలియజేశారు.



## గద్దర్‌కు ఘన నివాళి

శంకరపట్నం, ఆగస్టు 7 (మనం న్యూస్)ః సిపిఐ మండల కార్యదర్శి పిట్టల సమ్మయ్య ఆధ్వర్యంలో సోమవారం మండల కేంద్రంలో ప్రజా గాయకుడు, యుద్ధ నౌక గద్దర్‌కు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి, గద్దర్ మృతికి సంతాపం ప్రకటించారు. అనంతరం సమ్మయ్య మాట్లాడుతూ ఎర్రజెండాను ఎరుపెక్కించిన విప్లవాల యుద్ధనౌక, చీమలదండు కదలినై పాముల గుండెల్లో అదిరినై అంటూ గొంతు ఎత్తి గర్జించి పాడి, నెమలి పించం వలె ఆటలాడిన గద్దర్‌కు విప్లవ జోహార్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల సహాయ కార్యదర్శి కన్నం సదానందం, కార్యవర్గ సభ్యుడు తాడవేణి రవి , గద్దర్ అభిమానులు గోదారి లక్ష్మణ్, వంగ బిక్షపతి, దుర్గం మారుతి, బూర్ల మొగిలి, తాళ్లపల్లి సుమన్ పాల్గొన్నారు.

## తహసిల్దార్ సమ్మయ్యను కలిసిన వైస్ ఎంపిపి రమేష్



శంకరపట్నం, ఆగస్టు 7 (మనం న్యూస్)ః శంకరపట్నం మండల నూతన తహసిల్దార్ ఎస్.సమ్మయ్యను మండల పరిషత ఉపాధ్యక్షులు పులికోట రమేష్ సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కో-ఆప్షన్ సభ్యులు పులి కోట మహేందర్, నునిగంటి అభి, బిఆర్ఎస్ నాయకులు పులికోట విద్యానందం, నునిగంటి రాజు, సోమిడి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఆర్డీవోగా బాధ్యతలు స్వీకరించిన రాజు

### సన్మానించి స్వాగతం పలికిన సిబ్బంది



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 7 (మనం న్యూస్)ః హుజురాబాద్ నూతన ఆర్డీవోగా ఎస్.రాజు సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా కార్యాలయ సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్, శంకరపట్నం, ఇల్లందకుంట తహసీల్దార్ కార్యాలయ సిబ్బంది, ఆర్డీఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## టీఎన్జీవోల సంఘ సభ్యత్వ నమోదు కార్యక్రమం



జగిత్యాల ప్రతినిధి , ఆగస్ట్ 7( మనం న్యూస్): జగిత్యాల జిల్లా టీఎన్జీవో సంఘం జిల్లా అధ్యక్షులు భోగ శశిధర్, కార్యదర్శి నాగేందర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ లో గత కొన్ని సంవత్సరాలు గా కాంట్రాక్ట్ పద్దతిలో విధులు నిర్వహిస్తూ ఇటీవలే రెగ్యులరైజ్ చేయబడ్డ ఉద్యోగులు పాల్గొని సభ్యత్వం తీసుకున్నారు. అనంతరం శశిధర్ మాట్లాడుతూ ఉద్యోగుల సమస్యల పరిష్కారంలో టీఎన్జీవోల సంఘం ఎప్పుడు ముందు ఉంటుందని, ఉద్యోగులకు రావలసిన ప్రయోజనాలను సకాలంలో అందించడానికి కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ హెల్త్ ఫోరం అధ్యక్షులు రాజేశం, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ ఉద్యోగులు వినయ్, సాయి, రాములు, కల్పన ఉద్యోగులు పాల్గొన్నారు.

# విద్యాసంస్థల వాహనాలకు ఫిట్నెస్ సర్టిఫికెట్ తప్పనిసరి

## డిఎస్పీ నాగేంద్రచారి



వేములవాడ, ఆగస్ట్ 7 (మనం న్యూస్): విద్యాసంస్థలు ప్రతి వాహనానికి తప్పనిసరిగా రోడ్ ట్రాన్స్ పోర్ట్ శాఖ జారీ చేసిన ఫిట్నెస్ సర్టిఫికెట్ ఉండాలని వేములవాడ డిఎస్పీ నాగేంద్రచారి అన్నారు. వేములవాడ సబ్ డివిజన్ లోని అన్ని ప్రవేట్ పాఠశాలల యజమానులకు, బస్ డ్రైవర్లకు సోమవారం డిఎస్పీ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ ప్రతి పాఠశాలల్లో, బస్‌లలో సిసి కెమెరాల ఏర్పాటు చేసుకోవా లన్నారు. ప్రమాదాలు జరుగకుండా బస్ డ్రైవర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటుకు పోలీస్ శాఖ సహాయసహకారాలు ఉంటాయని అన్నారు. అదేవిధంగా ప్రతి ఒక్కరికి పిల్లల యెక్క చట్టాల గురించి తెలిసి ఉండాలని, పిల్లల రక్షణ గురించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో చట్టాలు చేయడం జరిగిందని తెలిపారు. పిల్లలు తల్లిదండ్రులతో చెప్పుకొని విషయాలు స్కూల్స్ లో టీచర్స్ కి చెప్పుకుంటారని, సురక్షితమైన వాతావరణాన్ని కల్పించడం మనందరి బాధ్యత అన్నారు. తల్లిదండ్రులతో పాటుగా ఎక్కువ సమయం పిల్లలతో ఉండేది ఉపాధ్యాయులు కాబట్టి వారిని ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. ఈ మధ్య కాలంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల దృష్ట్యా ముఖ్యంగా స్కూల్ బస్సులకు సంబంధించి బయట జరుగుతున్న ప్రమాదాల దృష్ట్యా స్కూల్స్ బస్ డ్రైవర్స్ కి ట్రాఫిక్, రోడ్ సేఫ్టీ పై అవగాహన ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిం దని అన్నరు. రోడ్డు ప్రమాదాలలో డ్రైవర్ల నిర్లక్ష్యం, అతివేగంగా నడపడం వల్లనే ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. స్కూల్స్ బస్ లకి సంబంధించి అన్ని వాహన పత్రాలు కల్గివుండాలని, బస్సు సరైన కండిషన్ లో ఉందో లేదో ముందే జాగ్రత్తపడాలని, వర్షాకాలంలో డ్రైవర్ అప్రమత్తంగా లేకపోతే రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణించే వారిలో చాలా మంది చిన్న పిల్లలే ఉంటారు కాబట్టి వారి పట్ల చాలా జాగ్రత్త వహించాలిని సూచించారు. స్కూల్ వాహనాలకు ఎలాంటి చిన్న ప్రమాదం జరిగిన సంబంధిత డ్రైవరు, యాజమాన్యంపై కఠినంగా వ్యవహరిస్తాం అన్నారు. పిల్లలని స్కూల్ కి తీసుకొని వచ్చేటప్పుడు, ఇంటికి తీసుకొని వెళ్లే క్రమంలో బస్సు హెల్పర్ వెనుక, ముందు చూసుకొన్నాకనే వారిని దించాలన్నారు. పిల్లలు రోడ్డు దాటవలసివస్తే హెల్పర్ తప్పక దాటించాలని సూచించారు. వర్షా కాలంలో బస్సు బ్రేక్, లైట్స్, ఇండికేటర్స్, పార్కింగ్ లైట్స్, వైపర్స్ పనిచేస్తున్నాయో లేదో చెక్ చూసుకో వాలని సూచించారు. మద్యం తాగి ఎట్టి పరిస్థితుల్లోనూ డ్రైవ్ చేయకూడదని సూచించారు. ఎన్నో కుటుంబాలు బస్సు డ్రైవర్ల మీద చాలా నమ్మకంతో తమ తమ పిల్లలని స్కూల్స్ కి బస్సుల్లో పంపిస్తున్నారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయొద్దని ఈ సంధర్బంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వేములవాడ సిఐ కరుణాకర్, కృష్ణకుమార్, సిరిసిల్ల ఎస్ఐ ఎల్లగౌడ్, ట్రాఫిక్ ఎస్ఐ రాజు పోలీస్ సిబ్బంది, డ్రైవర్లు, వాహనాల యజమానులు పాల్గొన్నారు.



## ఆయిల్ ఫామ్ సాగుపై అపోహలు విడనాడాలి

### ఉద్యానశాఖ ఏఈఓ తిరుపతి

ఇల్లందకుంట, ఆగస్టు 7 (మనం న్యూస్)ః మండలంలో ఆయిల్ ఫామ్ సాగుకు ముందుకొచ్చిన రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకోవాలని, ఎలాంటి అపోహలకు తావివ్వకుండా ఆయిల్ ఫామ్ సాగు చేయాలని ఏఈఓ తిరుపతి రైతులను కోరారు. సోమవారం మూషం కాశినాదం అనే రైతు కొత్తగా ఆయిల్ ఫామ్ మొక్కలను నాటిన ట్లు తెలిపారు. ఖమ్మం జిల్లాలోని అశ్వరావుపేట లో నాటిన మొక్కలను ఈ ప్రాంత ప్రజలకు క్షేత్ర పరిశీలన చేసినట్లు తెలిపారు. మరికొందరు రైతులను తీసుకువెళ్లే ఏర్పాట్లు చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆయిల్ పామ్ సాగు చేపట్టే ఆసక్తి ఉన్న రైతులు ఆధార్ కార్డు, బ్యాంకు పాస్ పుస్తకం, పట్టాదారు పాసు పుస్తకం, 1-బి జిరాక్స్ కాపీలతో పాటు పాస్‌పోర్టు సైజు ఫోటో-2 డాక్యుమెంట్లు అందజేయాలని తెలిపారు. ఇతర వివరాలకు మంజువాణీ 79977 25047, ఫామ్ఆయిల్ ఫీల్డ్ అధికారి వేణు 91541 87762 నంబర్లలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు ముషం కాశీనాథం, రమేష్ రెడ్డి, సంపత్, మహేష్, రామకృష్ణ, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాలవికాస ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 7 (మనం న్యూస్): బాల వికాస స్వచ్ఛంధ సంస్థ ఆధ్వర్యంలో సోమవారము ధర్మరాజుపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా లక్ష్మీ నరసింహ హస్పిటల్ సహకారంతో గ్రామంలో వైరల్ ఫీవర్‌తో పాటు పలు వ్యాధులకు ఉచితంగా వైద్యం చేయడంతో పాటు రక్తపరీక్షలు, బిపి, షుగర్ పరీక్షలు నిర్వహించిన వైద్యులు, దాదాపు వంద మందికి ఉచితంగా మందులు అందించారు. స్త్రీ వైద్య నిపుణులు డాక్టర్ తేజ, డాక్టర్ సౌజన్య, నర్సులు రాజేశ్వరి, ఫరా, ఇంచార్జి రవిందర్‌లు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్ కవిత, గ్రామ కార్యదర్శి మధుసూదన్, కారోబార్ మొగిలయ్య, ఆశ వర్కర్ అన్నపూర్ణ, బాలవికాస కో- ఆర్డినేటర్స్ ఖాజా బీ, లీలా, మమత రజిత, తదితరులు పాల్గొన్నారు.

## శిశువు పుట్టిన గంటలోపే తల్లి పాలందించాలి

### ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శైలజ



జగిత్యాల ప్రతినిధి, ఆగస్టు 7 ( మనం న్యూస్): శిశువు పుట్టిన గంటలోపే అమృతంతో సమానమైన తల్లిపాలను అందించాలని సారంగాపూర్ మండలం రేచపెల్లి సెక్టారు ఐసిడిఎస్ సూపర్ వైజర్ శైలజ అన్నారు. సోమవారం రేచపెల్లి సెక్టార్ పరిధిలోని బట్లుపల్లి, పోతారం, రేచపల్లి అంగన్వాడి కేంద్రాల్లో తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రేచుపల్లి అంగన్వాడి సెంటర్‌ను స్వచ్ఛ సర్వేక్షన్ బృందం పర్యవేక్షించింది. అనంతరం తల్లులకు టి హెచ్ ఆర్ పంపిణీ, శ్రీమంతాలు, అన్నప్రాసన, అక్షరాభ్యాసం కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం శైలజ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆగస్టు నెల మొదటి వారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. బిడ్డ పుట్టిన గంటలోపే అమృతం లాంటి ముర్రిపాలు అందిస్తే పిల్లలకు రోగనిరోధక శక్తి పెరుగుతుందన్నారు. తల్లిపాలు పిల్లలకు దేవుడు ఇచ్చిన వరమని, మొదటి ఆరు నెలలు తల్లిపాలే ఇవ్వాలని వివరించారు. ఆరు నెలల వయసు వచ్చేంతవరకు కేవలం తల్లిపాలు మాత్రమే తాగించాలని, ఏలాంటి ఇతర పదార్థాలను ఇవ్వకూడదని పేర్కొన్నారు. ఆరు నెలలు దాటిన తర్వాత మాత్రమే అనుబంధ పోషక ఆహారము తినిపించాలి అంగన్వాడి కేంద్రంలో ఇచ్చే బాలామృతాన్ని తప్పకుండా తినిపించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్వాడి టీచర్లు, ఆయాలు, ఏఎన్ఎంలు, ఆశాలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.



## గ్రామపంచాయతీ కార్మికుల వంటావార్పు

కొత్తపల్లి, ఆగస్టు 7 (మనం న్యూస్)ః గత 31 రోజులుగా సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదని పేర్కొంటూ సోమవారం గ్రామ పంచాయితి కార్మికులు కరీంనగర్, కొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయాల ఎదుట వంటా వార్పు కార్యక్రమా లను నిర్వహించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. కార్మికుల సమస్యలు పరిష్కరించేంతవరకు సమ్మెను విరమించేది లేదని, రాబోయే కాలంలో సమ్మెను మరింత ఉధృతం చేస్తామని తెలిపారు. గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన డిమాండ్లు నెరవేర్చే అంతవరకు ఐక్య పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఎంపీడీవోలు, డిపిఓలు చట్టబద్ధంగా సమ్మె నోటీసు ఇచ్చి సమ్మె చేస్తున్నప్పటికీ ఉద్యోగాలు తీసేస్తామని బెదిరించడం సరైంది కాదని అవసరమైతే డిపిఓ కార్యాలయాలను కూడా ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఎదెల్లి సంపత్ మండల అధ్యక్షులు కూర అంజిరెడ్డి,నాయకులు మహేష్, వేల్పుల లక్ష్మినారాయణ, రవీందర్రావు, సంపత్, అంజిరెడ్డి, వడ్డూరి లక్ష్మీనారాయణ, ఎలుక పెల్లి సారయ్య, పుత్తూరు మల్లయ్య, మహంకాళి కొమరయ్య, గంధసిరి సంపత్, 16 మండలాల కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు



రాజన్న సిరిసిల్ల, ఆగస్ట్ 7 (మనం న్యూస్): సిరిసిల్ల పట్టణంలోని నేతన్న జంక్షన్, ఆచార్య కొండ లక్ష్మణ్ బాపూజీ జంక్షన్ లో సోమవారం జాతీయ చేనేత దినోత్సవ వేడుకలను మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నిర్వహించనున్న జాతీయ చేనేత దినోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి పద్మశాలి కుల బంధువులతో కలిసి వెళ్లారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మంచె శ్రీనివాస్, కౌన్సిలర్ వెల్దండి దేవదాస్, బిఆర్ఎస్ పార్టీ సిరిసిల్ల శాఖ అధ్యక్షులు జిందం చక్రపాణి, పాలిస్టర్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మండలి సత్యం తదితరులు పాల్గొన్నారు.

# బిసి యోధుల అవార్డులు ప్రదానం



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 7 (మనం న్యూస్): బిసిల దినోత్సవాన్ని పురస్కరించుకుని తెలంగాణ బిసి కులాల నాయకులు, తెలంగాణ నాయీబ్రాహ్మణ ఐక్యవేదిక రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గుంజపడుగు హరిప్రసాద్, జికెఎస్ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేకల చంద్రశేఖర్ యాదవ్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఫిలింభవన్‌లో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిసి కులాలలో సేవ చేసిన వారితోపాటు, సమాజ సేవ చేస్తున్న బిసి కులాల నాయకులకు బిసి యోధుల అవార్డును ప్రదానం చేసి ఘనంగా సన్మానించారు. అనంతరం బిసి కులాల నాయకులు గుంజపడుగు హరిప్రసాద్, మేకల చంద్రశేఖర్ యాదవ్, సుతారి లచ్చన్న లు మాట్లాడుతూ బిసి మహనీయులు ఎందరో సమాజ హితం కోసం అటు స్వతంత్ర ఉద్యమంలో ఇటు తెలంగాణ రైతాంగ పోరాటంలో పాల్గొని అసువులు బాసారన్నారు.. వారందరినీ స్మరించుకుంటూ అగస్టు 7న బిసిల దినోత్సవం పురస్కరించుకుని మహనీయుల పేరిట బిసి నాయకులకు అవార్డులను అందిస్తున్నట్లు తెలిపారు. బిసి కులాలకు రిజర్వేషన్ రావడం కోసం విశేషంగా కృషి చేసిన బిందేశ్వరీ ప్రసాద్ మండల్ 105 వ జయంతి సందర్భంగా ఈ నెల 25 వతేదీన పెద్ద ఎత్తున కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ప్రకటించారు. మండల్ జయంతి కార్యక్రమాలకు ప్రతి బిసి కుల సంఘం నాయకులు హాజరై బిసి శక్తిని చాటాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భగా మేరు సంఘం నుండి మాడిశెట్టి స్వామికి అనబేరి ప్రభాకర్ రావు అవార్డు, కురుమ కులం సంఘం నాయకులు కర్రె పావనికి సావిత్రి బాయి పూలే అవార్డు, ఎల్లాపి కుల సంఘ నాయకులు తాటి ప్రభావతికి చాకలి అయిలమ్మ అవార్డు, పెరుక కులస్తులు గాండ్ల చంద్రశేఖర్‌కు పండుగల సాయన్న అవార్డు, కమ్మరి నుండి రధారపు శ్రీనివాస్‌కు సర్దార్ సర్వాయి పాపన్న అవార్డు, రజకుల నుండి పూసల సంపత్ కు డాక్టర్ చుక్క సత్తయ్య అవార్డు, గంగపుత్రుల సంఘ నాయకులు మోసం అంజయ్యకు శ్రీకాంత చారి అవార్డు, యాదవ కుల నాయకులు మంచాల పోచన్న యాదవ్‌కు మారోజు వీరన్న, వడ్రంగి నుండి మంచిర్యాల బ్రహ్మంకు సంత్ గాడ్గే బాబా, గండ్లతిలకుల నుండి జక్కం సంపత్‌కు కొండా లక్ష్మణ్ బాపూజీ, నాయీబ్రాహ్మణ నుండి ఓల్లోజి శ్రీనివాస్‌కు చత్రపతి శివాజి మహారాజ్, ఆరెకటిక నుండి మిరియల్‌కార్ నరేందర్‌కు ఛత్రపతి సాహూ మహారాజ్, పూసల కులం నుండి పొదిల్ల సదానందంకు పెరియార్ రామస్వామి, కునపులి నుండి భరతం సురేందర్‌కు మిద్దే రాములు, గంగిరెద్దుల సంఘం వెంకటికి ములాయం సింగ్ యాదవ్ అవార్డులను అందించారు. ఈ కార్యక్రమంలో బిసి కులాల నాయకులు పెండ్యాల మహేష్, సింగిరాల వెంకటస్వామి, తూల భాస్కర్ రావు, కర్రె శ్రీనివాస్, గర్శకుర్తి శంకర్, జంపాల మనోహర్, కిన్నెర సురేష్, దాడి సంపత్ యాదవ్, బెల్లంపల్లి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటి వద్దకే జాతీయ జెండాలు

### ఆన్ లైన్ లో 12వరకు బుకింగ్ కు ఛాన్స్

### కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరింటెండెంట్ శివాజీ



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 7(మనం న్యూస్): ప్రజల చేరువకు ఓ వైపు పథకాలు, కార్యక్రమాలతో ముందుకు సాగుతున్న తపాల శాఖ మరోవైపు పౌరులందరిలో దేశభక్తి, ఐక్యతను పెంపొందించడమే లక్ష్యంగా గతేడాది వజ్రోత్సవాల్లో భాగంగా చేపట్టిన 'హర్ ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని ఈసారి కూడా నిర్వహిస్తున్నట్లు కరీంనగర్ డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ కె.శివాజి ఒక ప్రకటనలో తెలిపారు. గతేడాది నిర్వహించిన హర్ ఘర్ తిరంగ-1'కు పౌరుల నుంచి మంచి స్పందన వచ్చిందని, సుమారు 25వేలకుపైగా జాతీయ జెండాలను వారి ఇంటి వద్ద అందజేయడం జరిగిందని, పౌరులు అందించిన స్ఫూర్తితో ఈసారి కూడా వారి సౌలభ్యం కోసం ఇంటి వద్దనే జాతీయ జెండాలను అందించనున్నట్లు పేర్కొన్నారు. హర్ ఘర్ తిరంగా -2 పేరిట ఆన్లైన్లో, పోస్టాఫీసుల ద్వారా జాతీయ జెండాల విక్రయాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కరీంనగర్ డివిజన్ పరిధిలో ఉన్న అన్ని పోస్టాఫీసులలో జాతీయ జెండాలు 25 రూపాయలకే అందించనున్నట్లు తెలిపారు. డబ్ల్యు.డబ్ల్యు.డబ్ల్యు. ఈపోస్టఆఫీస్. జివోవి.ఐఎన్ ఆన్‌లైన్ సైట్ ద్వారా ఈ నెల 12వ తేదీ వరకు బుక్ చేసుకునే అవకాశాన్ని కల్పించినట్లు తెలిపారు. ఒక్కొక్కరు ఐదు జెండాల వరకు కొనుగోలు చేయవచ్చని, డెలివరీకి ఎలాంటి అదనపు ఛార్జీలు లేకుండా సూచించిన చిరునామాలో ఈ నెల 13వ తేదీలోగా అందించనున్నట్లు వివరించారు. ఆఫ్ లైన్ లో ఈ నెల 14వ తేది వరకు జెండాలు విక్రయించనున్నట్లు, పూర్తి వివరాల కోసం దగ్గరలోని పోస్టాఫీసుల్లో సంప్రదించాలని శివాజి సూచించారు.

## సుప్రీం తీర్పు మోడీ ప్రభుత్వానికి చెంప పెట్టు

### డిసిసి అధికార ప్రతినిధి ప్రవీణ్ కుమార్



చిగురుమామిడి, ఆగస్టు 7 (మనం న్యూస్): కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీ లోక్‌సభ సభ్యత్వ పునరుద్ధరణ విషయంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కేంద్రంలోని మోడీ ప్రభుత్వానికి చెంపపెట్టులాంటిదని డిసిసి అధికార ప్రతినిధి దాసరి ప్రవీణ్‌కుమార్ నేత ఒక ప్రకటనలో పేర్కొన్నారు. సుప్రీం తీర్పు వల్ల బిజెపి ప్రభుత్వం కుట్రలు మరోసారి బహిర్గతమయ్యాయని తెలిపారు. ఇది ప్రజాస్వామ్య విజయమని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడానికి ఇది ఆరంభమని పేర్కొన్నారు.

## గాయపడ్డ దివ్యాంగునికి ఆర్థిక సహాయం



కొత్తపల్లి, ఆగస్ట్ 7(మనం న్యూస్): కొత్తపల్లిలో మీ సేవా కేంద్రం నిర్వహిస్తోన్న దివ్యాంగుడు చిగుళ్ల నాగరాజు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న కురుమ సంఘం నాయకులు చిట్కూరి శ్రీనివాస్ కురుమ విరాళాల రూపంగా సేకరించిన 35వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ ఈ సహాయ కార్యక్రమానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు పెద్ది బీరయ్య, గౌరవ అధ్యక్షులు కెంచా లక్ష్మీపతి, నాయకులు కెంచా ఓదెలు, పెద్ది ధర్మయ్య శవల మల్లేశం, కుకట్ల కుమార్, కెంచా చంద్రమౌళి, సాయిల్ల అశోక్, చిట్కురి రాజమల్లు, తదితరులు పాల్గొన్నారు .

## భారతదేశం చేనేత వస్త్రాలకు పుట్టినిల్లు

### అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి

### మరమగ్గాలను పరిశీలించిన విద్యార్థులు



కొత్తపల్లి, ఆగస్టు 7 (మనం న్యూస్): భారతదేశం చేనేత వస్త్రాలకు నిలయంగా మారి దేశాభివృద్ధిలో గణనీయ పాత్ర పోషిస్తుందని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం అల్ఫోర్స్ విద్యాసంస్థలకు చెందిన 6వ తరగతి విద్యార్థులు కొత్తపల్లిలోని మరమగ్గాల క్షేత్రాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పర్యటనకు బయలుదేరే ముందు విద్యార్థులతో మాట్లాడిన ఆయన పలు సూచనలు చేశారు. చేనేత కార్మికులు దేశానికి వెన్నుముక్కలాంటి వారని, వారు లేకుండా అభివృద్ధిని సాధించలేమన్నారు. భారతదేశంలో తయారు చేయబడిన పలు చేనేత వస్త్ర ఉత్పత్తులను ఇతర దేశాలకు చాలా చౌకగా పంపించడమే కాకుండా వాటిని సద్వినియోగ పర్చేలే ఎప్పటికప్పుడు చేయూతనివ్వాలన్నారు. ప్రతి ఒక్కరు ఉత్తమంగా విద్యనభ్యసించి చేనేత కార్మికులకు బాసటగా నిలువాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత వస్త్రాలను వాడడం వలన పలు మార్పులు జరుగుతాయని ప్రత్యేకంగా శరీరం చక్కగా ఉంటుందని చెప్పారు. భారతదేశంలో చేనేత కార్మికులకు ప్రత్యేక గుర్తింపు ఉందని, వారు కృషి చేసే విధానం చాలా స్ఫూర్తిదాయకమని చెప్పారు వారు చేసే కృషికి, అత్యుత్తమ కార్యసాధనను నిర్వర్తిస్తున్న వారికి విద్యార్థులందరు శుభాకాంక్షలు తెలియజేశారు. క్షేత్ర పర్యటనలో భాగంగా విద్యార్థులు పలు ఆసక్తికరమైన విషయాలను వారి నుండి తెలుసుకున్నారు. ప్రత్యేకంగా నేత వేసే విధానాన్ని మగ్గాల మీద చూపెట్టి ఆసక్తిని పెంచారు. ఈ కార్యక్రమంలో సాంఘీకశాస్త్ర ఉపాధ్యాయులు, పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.



## గద్దర్‌కు కాంగ్రెస్ నాయకుల ఘన నివాళి

చిగురుమామిడి, ఆగస్టు 7 (మనం న్యూస్): ప్రజా యుద్ధనౌక, గాయకులు గద్దర్ మృతి పట్ల కాంగ్రెస్ నాయకులు ఘన నివాళ్లు అర్పించారు. సోమవారం మండల కేంద్రంలో గద్దర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టమల్ల రవీందర్ , అధికార ప్రతినిధులు ఐరెడ్డి సత్యనారాయణరెడ్డి, దాసరి ప్రవీణ్ కుమార్, మండల అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బోయిని నరేష్, ఉపాధ్యక్షుడు ఠాకూర్ నరేందర్ సింగ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండి షాబుద్దీన్, బిసి సెల్ అధ్యక్షుడు సంపత్, గ్రామ శాఖ అధ్యక్షులు వడియాల సుధాకర్ రెడ్డి, గాజపాక సునీల్, సీనియర్ నాయకులు గుంటి ఎల్లయ్య, ఏబీకే చారి, కవంపల్లి సంజీవ్, కోనేటి రాములు, పరశురాములు, యూత్ కాంగ్రెస్ నాయకులు గట్టు ప్రశాంత్, వడియాల సంతోష్ రెడ్డి, బోయిని వేణు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా రెడ్డి యాదగిరి



చిగురుమామిడి, ఆగస్టు 7 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులుగా కొండాపూర్ గ్రామానికి చెందిన రెడ్డి యాదగిరిని నియమిస్తున్నట్లు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్ సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా యాదగిరికి నియామక పత్రాన్ని అందించారు. అనంతరం రెడ్డి యాదగిరి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మాజీ ఎంపి పొన్నం ప్రభాకర్, డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ, హుస్నాబాద్ మాజీ శాసన సభ్యులు అలిగిరెడ్డి ప్రవీణ్ రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పడాల రాహుల్, జిల్లా ఇంచారిజ రామ్మూర్తి గోపి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిట్టీమల్ల రవీందర్, అధికార ప్రతినిధి సత్యనారాయణ రెడ్డి, మండల యువజన కాంగ్రెస్ హుస్నాబాద్ అధ్యక్షులు బినవేని రాకేష్, చిగురుమామిడి ఇంచార్జి చిదురాల సురేష్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ హయాంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతానని తెలిపారు.

# ప్రజల సమస్యలు పరిష్కరించేందుకే ప్రజావాణి

## డిఆర్వో రాజేశ్వర్

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 7 (మనం న్యూస్): ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకే ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిఆర్వో రాజేశ్వర్ అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో ఆసిఫాబాద్ ఆర్డిఓ సురేష్ తో కలిసి ఆయన అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా రెబ్బెన మండలం కిష్టాపూర్ గ్రామానికి చెందిన సునార్కర్ శ్రీనివాస్, సిర్పూర్ మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఆత్రం పగ్గు బాయ్ తమకు సొంత ఇంటి స్థలం ఉందని, ఇల్లు నిర్మించుకునేందుకు గృహలక్ష్మి పథకం కింద ఆర్థిక సహాయం అందించాలని కోరుతూ వేరువేరుగా దరఖాస్తు సమర్పించారు. సిర్పూర్ మండలం పవర్ గూడ గ్రామస్తులు తాము షెడ్యూల్ తెగలకు చెందిన వారమని, తాము సాగు చేసుకుంటున్న భూమికి రెవెన్యూ పట్టాలు ఉన్నాయని, సాగు చేసుకుంటున్న భూమి పక్కన మిగిలి ఉన్న భూమిని తమ పేరిట పట్టా చేయాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఆసిఫాబాద్ మండలం మోతిగూడ గ్రామానికి చెందిన దుర్గం రజిత తాను 12 తరగతి వరకు చదువుకున్నానని, కిరాయి ఇంట్లో ఉంటూ కూలి పని చేసుకుంటూ జీవిస్తున్నానని, తనకు అంగన్వాడీ టీచర్గా అవకాశం కల్పించాలని కోరుతూ అర్జీ సమర్పించారు. సిర్పూర్ యు మండలం పాములవాడ గ్రామానికి చెందిన ఆత్రం చందన్ షావ్ తనకు దివ్యాంగుడిగా సర్టిఫికెట్ ఉందని పెన్షన్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకున్నారు.



లింగాపూర్ మండలం పిక్లా తాండ గ్రామానికి చెందిన జాదవ్ జైలా తనకు ప్రమాదవశాత్తు కాలు విరిగిందని, చేతి కర్ర సహాయంతో మాత్రమే నడపగలనని, తనకు సదరం శిబిరం నుండి సర్టిఫికెట్ ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు అందజేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను సంబంధిత అధికారుల సమన్వయంతో పరిష్కరిస్తామని తెలిపారు.

## గ్రామపంచాయితీ కార్మికుల రాస్తారోకో



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 7 (మనం న్యూస్): సమస్యల పరిష్కారం కోసం గత 33 రోజుల నుంచి తాము సమ్మె చేస్తోన్నా రాష్ట్ర ప్రభుత్వం పట్టనట్లు వ్యవహరిస్తోందని నిరసిస్తూ సోమవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలో గ్రామపంచాయితీ కార్మికులు రాస్తారోకో నిర్వహించారు. కరీంనగర్ జిల్లా జెఎసి నాయకులు కొప్పుల శంకర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామపంచాయితీ కార్మికులు, సిబ్బంది ఎంపిడివో కార్యాలయం నుంచి అంబేద్కర్ కూడలి వద్దకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం సమీపంలోని ప్రధాన రహదారిపై రాస్తారోకో నిర్వహించిన నిరసన తెలిపారు. ఈ సందర్భంగా దాదాపు గంటకు పైగా వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ రంగం కరీంనగర్ జిల్లా నాయకులు కదిరే రమేష్, హుజురాబాద్ మునిసిపల్ విభాగం నాయకులు అజ్జు, అధ్యక్షులు తూముల కుమారస్వామి, పలు గ్రామపంచాయతీలో నుండి కారోబార్లు, పారిశుద్ధ కార్మికులు, ఎలక్ట్రిషన్లు పంపు డ్రైవర్లు , ట్రాక్టర్ డ్రైవర్లు పాల్గొన్నారు.

## బిసి విద్యార్థి సంఘ బాలికల విభాగం ఇంచార్జిల నియామకం



సిరిసిల్ల అర్బన్, ఆగస్టు 7 ( మనం న్యూస్): బిసి విద్యార్థి సంఘం రాజన్న సిరిసిల్ల జిల్లా గర్ల్స్ వింగ్ ఇంచార్జిలుగా వడ్ల హరిప్రియ, మ్యాన శ్రీజలను నియమిస్తున్నట్లు బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర కో-ఆర్డినేటర్ కంచర్ల రవి గౌడ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు హరిప్రియ, శ్రీజలకు సోమవారం నియామకపత్రాలు అందించారు. ఈ సందర్భంగా జిల్లాలో బిసి విద్యార్థి సంఘం గర్ల్స్ విభాగాన్ని బలోపేతం చేయాలని, విద్యార్థి సమస్యలపై ఎప్పటికప్పుడు పోరాటం చేయాలని సూచించారు.

## ప్రజావాణి దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలి

### అదనపు కలెక్టర్లు అరుణశ్రీ, శ్యాంప్రసాద్



పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): ప్రజావాణి దరఖాస్తులను అధికారులు సకాలంలో పరిష్కరించాలని, ఆలసత్వం వహిస్తే చర్యలు తీసుకోవడం జరుగుతుందని అదనపు కలెక్టర్లు ఆరుణ శ్రీ, శ్యాం ప్రసాద్లు ఆదేశించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం అదనపు కలెక్టర్లు నిర్వహించారు. ఈసందర్బంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తులకు అధిక ప్రాధాన్యతనిచ్చి ప్రజలు ఇచ్చిన అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి, దరఖాస్తులు పెండింగ్లో లేకుండా అర్జీదారుని సమస్యలను సకాలంలో పరిష్కరించాలని, ఒకసారి ప్రజావాణికి వచ్చిన దరఖాస్తు దారులు మరోసారి రాకుండా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్లు అధికారులను ఆదేశించారు.



## సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

**లక్ష్మిసాయి హౌస్ ఓనర్స్ అసోసియేషన్ కమిటి ఎర్పాటు**

పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): సంక్షేమానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని నూతనంగా ఎన్నికైన లక్ష్మిసాయి హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటీ అధ్యక్ష, కార్యదర్శులు శంకర్ వేణుగోపాల్ అన్నారు. పెద్దపల్లి మున్సిపాలిటి పరిధి రంగంపల్లిలో గల 10వ వార్డు లక్ష్మీనగర్, సాయినగర్,చెందిన సొంతింటి యాజమాన్య సభ్యుల సంక్షేమ అభివృద్ధి కోసం లక్ష్మీసాయి ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ముందుగా లక్ష్మీనగర్లోని ఆరు వీధులకు బాధ్యులను నియమించుకొని వారి నాయకత్వంతో వెల్ఫేర్ అసోసియేషన్ కమిటీనీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటిని అధ్యక్షులుగా మల్లారపు శంకర్, ప్రధాన కార్యదర్శులుగా ఎర్రోజు వేణుగోపాల్, అధికారిగా ఆశాడపు తిరుపతి, ఉపా. ద్యాక్షులుగా రవీందర్, పోచయ్య, సహాయకార్యదర్శులుగా వీరేశం, శ్రీహరి, రాజమౌళి, మొండయ్య, కార్యదర్శులుగా కరకయ్య, శ్రీధర్, సత్యనారాయణ,రవితేజ, గౌరవ అధ్యక్షులుగా సదానందం, రవి కుమార్,న్యాయ సలహాదారులుగా సత్యనారాయణ, కుమారస్వామి,లతో పాటు కార్యవర్గ సభ్యులుగా నరసయ్య, సంపత్, కరుణాకర్, సుగుణాకర్, సత్యనారాయణ, శంకర్, కుమారస్వామి, కుమార్లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. లక్ష్మీనగర్ వీధి నెంబర్ 1బాధ్యులుగా సదానందం, పోచయ్య, సత్యనారాయచారి, వీదినంబర్ 2బాద్యులుగా వీరేశం, శ్రీహరి, వీధి నెంబర్ 3బాధ్యులుగా రవీందర్, సుగుణాకర్, వీధినెంబర్ 4 బాధ్యులుగా కరుణాకర్,సత్యనారాయణ, వీధినెంబర్ 5 కనకయ్య, సంపత్, వీధి నెంబర్ 6 వేణుగోపాల్, నరసయ్య, రవికుమార్, మేన్రోడ్డు మొండయ్య, తిరుపతి, శంకర్,సాయినగర్ వీధినెంబర్ 1 బాధ్యులుగా శంకర్కుమార్, వీధి నెంబర్ 2 రాజమౌళి, కుమారస్వామి, లీగల్ అడ్వైజర్గా సత్యం కుమారస్వామిలను ఎన్నుకున్నారు. లక్ష్మీనగర్ సాయినగర్ వీధి కన్వీనర్లుగా ఎన్నికయ్యారు. ఈకార్యక్రమంలో లక్ష్మిసాయి హౌస్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సొసైటి సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## పదవీ విరమణ పొందిన సైనికున్ని సన్మానించిన నగర కాంగ్రెస్



కరీంనగర్, ఆగస్టు 7 (మనం న్యూస్): ఆక్సిజన్ సరిగా అందని ఎత్తైన హిమాలయాల్లో పాకిస్తాన్, చైనా సరిహద్దుల్లో వివిధ హోదాల్లో ఇరవై సంవత్సరాలు పనిచేసి పదవీ విరమణ పొందిన సైనికులు కడారి మహేశ్వర్ రెడ్డిని నగర కాంగ్రెస్ కార్యాలయంలో సోమవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నగర కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మాట్లాడుతూ సరిహద్దుల్లో పహారా కాస్తూ కన్న వారికి, కుటుంబానికి, స్నేహితులకు దూరంగా ఉండి ప్రాణాలను సైతం లెక్క చేయకుండా దేశ భద్రత కోసం పని చేయడం గర్వకారణమన్నారు. విధి నిర్వహణలో భాగంగా హిమాలయాల్లో పహారాకాసే సమయంలో ఎముకలు కొరికే చలి వల్ల ఇన్ఫెక్షన్లు రావడం, చికిత్స చేయించుకోవడం, శత్రు మూకల కవ్వింపు చర్యలను తిప్పికొట్టడం కొన్ని ప్రాంతాల్లో ప్రతి కూల వాతావరణాన్ని ఎదుర్కోవలసి ఉంటుందని నరేందర్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చర్ల పద్మ, గుండాటి శ్రీనివాస్ రెడ్డి, షబానా మహమ్మద్, ముల్కల కవిత, ఊరడి లత, అన్నే జ్యోతి రెడ్డి, మహాలక్ష్మి, మెతుకు కాంతయ్య, మామిడి సత్యనారాయణ రెడ్డి, శ్రీధర్, ముల్కల యోన తదితరులు పాల్గొన్నారు.

## మానసిక వికలాంగుల కేంద్రంలో అన్నదానం



సుల్తానాబాద్,ఆగస్టు 06 మనం న్యూస్ : సుల్తానాబాద్ మండల కేంద్రంలోని మానసిక వికలాంగుల పునరావాస కేంద్రంలో వికలాంగులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. సోమవారం మండలఅ కేంద్రానికి చెందిన కీర్తిశేషులు పెగడ చందు జ్ఞాపకార్థం వారి తల్లిదండ్రులు పెగడ శారద ఐలయ్య సోదరుడు శివలు వికాలాంగుల కేంద్రంలో చందు జన్మదిన వేడుకలను నిర్వహించి వికాలంగులకు అన్నదనం చేపట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ చందు నిత్యం యువతకు సేవ అందించాలని సంకల్పంతో వ్యవహరించేవాడని అకాల మృతి వత పడడంతో తన సంక ల్పాన్ని నెరవేచ్చేందుకు ప్రతి ఏడు ఇలాంటి సేవ కార్యక్రమాలు నిర్వహి స్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు పెగడ పరుశరాములు,పెగడ చందు,ఏపిఎం శ్రీనివాస్,ధర్మేందర్లతో పాటు మానసిక వికలాంగులు ఆయాలు పాల్గొన్నారు.

## గర్భిణీలకు, బాలింతలకు పౌష్టికాహారం

### తల్లిపాలతో పాటు పిల్లలకు పండ్లు ఎంతగానో దోహదపడుతాయి

### మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి



పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): గర్భిణీలకు, బాలింతలకు ఫౌష్టికాహారం, పిల్లల ఎదుగుదలకు తల్లిపాలతో పాటు పిల్లలకు పండ్లు ఎంతగానో దోహదపడుతాయని పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ దాసరి మ మతా రెడ్డి అన్నారు. పట్టణంలోని శాంతినగర్‌లో అంగన్‌వాడి కేంద్రంలో సోమవారం లయన్స్‌క్లబ్ పెద్దపల్లి ఎలైట్ సభ్యులు దాసరి మమతప్రశాం త్‌రెడ్డి ఆర్థిక సహాయంతో 30మంది గర్బినీలకు, బాలింతలకు ఉచితంగా పౌష్టికాహారం మరియు పిల్లలకు పండ్లు పంపిణీ చేశారు. అనంతరం మున్సిపల్ చైర్మన్ మమతారెడ్డి మాట్లాడుతూ తల్లిపాల అవశ్యకత, లాబాల గురించి గర్బిణీలకు, బాలింతలకు తెలియజేశారు.గ ర్భిణీలు, బాలింతలు పోషకాలతో కూడిన పౌష్టికాహారం తీసుకోవాలని సూచిం చారు. పిల్లల ఎదుగుదలకు తల్లిపాలతో పాటు పండ్లు ఎంతోగానో దోహదపడుతాయని, పిల్లలకు ఎక్కువ మోతాదులో ఇవ్వాలని తెలిపారు. ఈకార్యక్రమంలో లయన్స్‌జోన్ చైర్మన్ సంపత్‌రావు,డిస్ట్రిక్ట్ కో ఆర్డినేటర్ కంకటి శ్రీనివాస్, ప్రెసిడెంట్ లైశెట్టి బిక్షపతి, సెక్రటరీ పిట్ట వెంకటేష్, కోశాధికారి ఆతీఫ్, రాఘువాపూర్ పీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ డా.లావణ్య, డాక్టర్ కీర్తన పాల్గొన్నారు.

## 12 కేసీఆర్ గొర్రెల యూనిట్‌లు మంజూరు



రామగిరి,ఆగస్టు 07 మనం న్యూస్ : రామగిరి మండలం రత్నాపూర్ లో మరో 12 గొర్రెల యూనిట్ల మంజూర్ అయినట్లు సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు తెలిపారు. రెండో విడతలో 72 మంది లబ్దిదారులు సబ్సిడీ గొర్రెల యూనిట్లకు ఎంపిక కాగా,వారిలో 42 మంది లబ్ధిదారులు రూ.43,750 డీడీలు చెల్లించారు. ఇప్పటివరకు 24 మంది లబ్ధిదారులు బీదర్ నుండి గొర్రెలు తెచ్చుకున్నారు. ఇప్పుడు మరో 12 మంది లబ్ధిదారులు గుంటూరు జిల్లా మాచర్ల పట్టణంకు మంగళవారం వెళుతున్నారు. ఒక్కో యూనిట్ లో రూ. 1,31,250 సబ్సిడీని సీఎం కేసీ ఆర్ ఇస్తున్నారు. ఒక్కో లబ్ధిదారునికి 20 గొర్రెలు ఒక పొట్టేలు అందిస్తున్నారు. గొర్రెల యూనిట్ల మంజూరు పట్ల ఎంపిటిసి ధర్మల రాజసంపత్,ఉపసర్పంచ్ దుబ్బాక సత్యరెడ్డి,బిఆర్ఎస్ అధ్యక్షులు బాద్రాపు ప్రశాంత్ రావు,బత్తిని ప్రశాంత్,మన్నాల రాహుల్ తదితరులు హర్షం వెలిబుచ్చారు.

## రక్తదానం చేస్తే మరొకరికి ప్రాణదానం చేసినట్లు

### కాల్వశ్రీరాంపూర్ ఎస్సై టి.శ్రీనివాస్




కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 07 మనం న్యూస్ : రక్తదానం చేసినట్లయితే మరొకరికి ప్రాణదానం చేసిన వారవుతారని ఎస్సై టి.శ్రీనివాస్ సూచిం చారు. కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని రెడ్డి ఫంక్షన్ హాల్‌లో సోమవారం రోజున రక్తదానం గురించి ప్రజాప్రతినిధులు అవగాహణ కల్పించారు. రక్తదానం చేయడం వల్ల కలిగే లాభాలను వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు,ఎంపీటీసీలు,వార్డు సభ్యులు పాల్గొన్నారు.

# పంచాయతి కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి

### కార్మికుల సమ్మెపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

### సమ్మెకు కాంగ్రెస్‌పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాం

### మాజీ ఎమ్మెల్యే విజయరమణారావు



పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనాలు తక్షణమే అమలు చేయాలని, కార్మికుల సమ్మెపై ప్రభుత్వం స్పందించి ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని మాజీ ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతి వర్కర్స్ యూనియన్స్ జేఏసీ చేపట్టిన నిరవదిక సమ్మె పెద్దపల్లి మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరాన్ని సోమవారం కాంగ్రెస్‌పార్టీ బృందంతో సందర్శించి సమ్మెకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామపంచాయతి లలో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వం ప్రకటించిన జీవో ప్రకారం వేతనాలు చెల్లించాలని,17 డిమాండ్ల పరిష్కారం ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజ యరమణారావు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్‌పార్టీ నాయకు లు, ప్రజాప్రతినిధులు, మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, నూగిల్ల మల్లయ్య, భూషనవేన సురేష్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, బూతగడ్డ సంపత్, మస్రత్, నెతట్ల కుమార్, తూముల సుభాష్, తాడూరి శ్రీమాన్,ఏడెల్లి శంకర్,కారెంగుల రమేష్, కొమ్ము శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గంగుల వెంకటేష్, అర్కుటి సంతోష్, దొడ్డుపల్లి జగదీష్, నాంశాని శ్రీనివాస్, గన్నమనేని తిరుపతిరావు, బొడ్డుపల్లి తిరుపతి, నూగిల్ల విరేశం, పసి,కాజా, మేరోజ్, గ్రామపంచాయతీ కార్మికులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లో స్పార్క్ ఇంగ్లీష్ లాంగ్వేజ్ ల్యాబ్ ప్రారంభం



రామగిరి,ఆగస్టు 07 మనం న్యూస్ : రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో స్పార్క్ లాంగ్వేజ్ ల్యాబ్ ను రామగిరి మండల విద్యాధికారి ఎమ్.సంపత్‌రావు,కల్వచర్ల గ్రామసర్పంచ్ గంట పద్మ, ఉమ్మడి కమాన్‌పూర్ మండల మాజీ జెడ్పిటిసి గంట.వెంకట రమణరెడ్డి ముఖ్యఅతిథిలుగా పాల్గొని ల్యాబ్‌ని ప్రారంభిం చారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సర్పంచ్,మాజీ జెడ్పిటిసి మాట్లాడుతూ పిల్లలతో సరైన పద్ధతిలో ఇంగ్లీష్ మాట్లాడించేందుకు ఇంగ్లీష్ లాగ్వేజ్ ల్యాబ్ ఏర్పాటు వారి అభివృద్ధికి కృషి చేస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. ఎమ్ఈ ఓ.సంపత్ రావు మాట్లాడుతూ కేవలం హైదరాబాద్ నగరం లాంటి కార్పొరేట్ స్కూల్స్‌లో మాత్రమే ఉండే ఇలాంటి ల్యాబ్‌ను కల్వచర్ల లాంటి గ్రామస్థాయికి తీసుకొచ్చి ఎన్నో వ్యయ ప్రయాసలు పడి పాఠశా లలో ఏర్పాటు చేసిన యాజమాన్యాన్ని ప్రత్యేకంగా అభినం దించా రు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బర్ల శ్రీనివాస్ ,డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, రంజిత్‌రెడ్డి, అనిల్ కుమార్‌రెడ్డి,స్పార్క్ కో ఆర్డినేటర్ రవికుమార్, మధులత,అధిక సంఖ్యలో పోషకులు, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు పాల్గొన్నారు.

# పల్లె,పట్టణాన్ని ఏకం చేసిన ప్రజాగొంతుక గద్దర్

### గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు

### మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ఉపాధ్యక్షులు విజయరమణారావు



పెద్దపల్లి, ఆగష్టు 07(మనం ప్రతినిధి): తెలంగాణ ప్రజాగాయకుడు, తెలంగాణ ఉద్యమాన్ని వెన్నుతట్టి గానంలేపిన మహానీయుడు గద్దర్ గొంతు మూగబోయిందని మాజీ ఎమ్మెల్యే,టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణారావు అన్నారు. సోమవారం పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని గాంధీ విగ్రహం వద్ద గద్దర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రజా గాయకుడు, తెలంగాణ ఉద్యమాన్ని పొడుస్తున్నపొద్దుమీద గానంతో తెలంగాణలోని ప్రతి పల్లె, పట్టణాన్ని, ప్రజానీకాన్ని ఏకం చేసి ముందుకు నడిపించిన ప్రజా గొంతుక గద్దర్ మరణించడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎలువాక రాజయ్య, నూగిల్ల మల్లయ్య, భూషనవేన సురేష్‌గౌడ్, కడార్ల శ్రీనివాస్, ఆరె సంతోష్, సంపత్, సయ్యద్ మస్త్రత్, నెతట్ల కుమార్, తూముల సుభాష్, ఏడెల్లి శంకర్, కారంగుల రమేష్, కొమ్ము శ్రీనివాస్, బండ శ్రీనివాస్, గంగుల వెంకటేష్, అర్కుటి సంతోష్, దొడ్డుపల్లి జగదీష్, గన్నమనేని తిరుపతిరావు, నాంశాని శ్రీనివాస్, దొడ్డుపల్లి తిరుపతి, విరేశం,పసి,రాజా,మేరోజ్‌లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# చేనేత బంధు ప్రకటించాలి



**- పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి**

**- ఘనంగా జాతీయ చేనేత దినోత్సవ వేడుకలు**

సుల్తానాబాద్,ఆగస్టు 07 మనం న్యూస్ : జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని సోమవారం సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని గాంధీనగర్ లో చేనేత సహకార సంఘం వద్ద పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు మేరుగు యాదగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి చేనేత దినోత్సవ వేడుకలను కార్మికులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం జిల్లా అధ్యక్షుడు వేముల రామ్మూర్తి,జిల్లా ఉపాధ్యక్షులు సాయిరి మహేందర్‌లు మాట్లాడుతూ చేనేత కులవృత్తులపై ఆధారపడి ఎంతో మంది పెద్దపల్లి జిల్లాలో ఉపాధి లేక కూలీ పనులు చేసుకుం టూ దుర్భరమైన జీవితం గడుపుతున్నారని,ఆవేదన వ్యక్తం



చేశారు. బిఆర్ఎస్ ప్రభుత్వం చేనేత సహకార సంఘాలను విస్మరిస్తోందని అన్నారు. చేనేత భీమా కంటే బ్రతికున్నప్పుడు నేత కార్మికులను ఆదుకునేందుకు చేనేత బంధు ప్రకటించాలని,కేంద్రం చేనేత వస్తువులపై జీఎస్టీని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సుల్తానాబాద్ సహకార సంఘాన్ని అభివృద్ధి పరిచి కార్మికులకు ఉపాధి కల్పించాలని అధికారులకు,స్థానిక మంత్రులు,ఎమ్మెల్యేకు విన్నవించిన గాని ఇంతవరకు స్పందించడం లేదని ఆరోపించారు. ఈ సందర్భంగా చేనేత కార్మికులను ఘనంగా సన్మానించారు. అనంతరం ఈ నెల 13న కోరుట్లలో నిర్వహించనున్న పద్మశాలి రాజకీయ యుద్ధభేరి సభ పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు వలస నీలయ్య,గుండ మురళి,సామల హరికృష్ణ,గాదాసు రవి,పేగడ పర్శరాములు,సామల రాజేంద్రప్రసాద్,పెగడ చందు,వలస భాస్కర్,మెరుగు వెంకటేష్,ఎలిగేటి రమేష్,కామని వెంకట రమణ,పెగడ శ్యాం సుందర్,సుంక మహేష్,వలస రాజమౌళి,నల్ల పోచమల్లు, నల్ల రాజమౌళి,బత్తుల దామోదర్ ,చిలగాని సందీప్,లక్ష్మ,భారతి,చేనేత కార్మికులు,మహిళలు పాల్గొన్నారు.

## భారీ వర్షానికి నేలకొరిగిన రెండు మహోవృక్షాలకు పునర్జన్మ

**డైరెక్టర్ (పర్సనల్,ఫైనాన్స్) ఎన్.బలరామ్ ఆదేశాల మేరకు విజయవంతంగా ట్రాన్స్ లోకేషన్**

రామగిరి,ఆగస్టు 07 మనం న్యూస్ : పర్యావరణ హిత చర్యలకు పెట్టింది పేరుగా ఉన్న సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ మొక్కల పెంపుదలకు, వృక్షాల సంరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది.ఇటీవల కురిసిన భారీ వర్షాలు ఈదర గాలులకు కొత్తగూడెం హెడ్ ఆఫీస్ లో గల 6 దశాబ్దాల నాటి భారీ మర్రి వృక్షం ఒకటి నేలకు ఒరిగి పోగా పర్యావరణహితుడు,మన ప్రేమికుడైన డైరెక్టర్ ఫైనాన్స్,పర్సన ల్ ఎన్.బలరామ్ సూచనల మేరకు ఈ వృక్షాన్ని లోపలి వేర్లతో సహా జెసిబితో పెకిలించి,భారీ క్రేన్ సాయంతో ట్రక్కులోనికి ఎక్కించి,కొత్తగూడెం బంగ్లోస్ ఏరియాలోని గెస్ట్ ప్రదేశం కి ట్రాన్స్ లొకేట్ చేశారు. అలాగే షటిల్ కోర్టుకు పక్కనే ఉన్న మరో 50 ఏళ్ల వయసున్న భారీ దిరిసినం వృక్షం నేలకు పడిపోగా దానిని కూడా ఇదే మాదిరిగా షటిల్ కోర్టు వెనుక వైపుకి ట్రాన్స్ లొకేట్ చేశారు. గతంలో రామగుండం-1 ఏరియాలో కూడా ఇదే విధంగా కొత్త ఓపెన్ కాస్ట్ గని ప్రాంతంలో గల పాతికేళ్ళ వయసు గల వృక్షాలను కూడా ఇదే విధంగా వేర్లతో సహా తొలగించి వేరు చోట ప్రతిష్టించడం జరిగింది. ఇప్పుడు ఆ చెట్లు తిరిగి



వృక్షాలుగా ఆరోగ్యంగా ఎదుగుతున్నాయి. కొత్తగూడెంలో వృక్షాల పునః ప్రతిస్థాపనకు కృషి చేసిన అధికారులు సిబ్బందికి డైరెక్టర్ ఫైనాన్స్,పర్సనల్ ఎన్.బలరామ్ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.



## రేషన్ షాప్ పూణ ప్రారంభించాలని జిల్లా అదనపు కలెక్టర్‌ను కలిసిన

**అడవిశ్రీరాంపూర్ ఎంపిటిసి దొడ్డ గీత రాణి- బాలాజీ**

ముత్తారం,ఆగస్టు 07 మనం న్యూస్ : ముత్తారం మండలంలో అడవిశ్రీరాంపూర్ గ్రామంలో రెండు రేషన్ షాపులు ఉండగా గత ఐదు నెలల క్రితం పోలం,ఎల్లయ్య అనే రేషన్ షాప్ డీలర్‌ను సరైన నిర్వహణ చేయకపోవడం వల్ల రెవెన్యూ అధికారులు సస్పెండ్ చేయడం జరిగింది. ఇప్పుడు మా గ్రామంలో గోలి రాజేశం అనే ఒకే డీలర్ రేషన్ ఇస్తున్నాడు కానీ సస్పెండ్ అయిన పోలం ఎల్లయ్య డీలర్‌కు సంబంధించిన రేషన్ లబ్ధిదారులకు బియ్యం మా గ్రామానికి రావడం లేదు దీనివలన మా గ్రామంలో పేద ప్రజలు చాలా ఇబ్బంది గురవుతున్నారు. దీని విషయంలో మేము 10.05.23 ఎమ్మార్వోకు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఎలాంటి స్పందన రాకపోవడం వల్ల సోమవారం పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్ శ్యాం ప్రసాద్ లాల్కు,వినతిపత్రం ఇచ్చి దీనిపై వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్‌ఙు కోరడం జరిగింది.

## కేశనపల్లిలో ప్రమాదవశాత్తు మోకుజారి కింద పడ్డ కళ్ళు గీత కార్మికుడు

ముత్తారం,ఆగస్టు 07 మనం న్యూస్ : మండలంలోని కేశనపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ప్రమాదవశాత్తు గీత కార్మికుడు తాడిచెట్టు ఎక్కుతుండగా మోకుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాలయ్యాయి. గ్రామానికి చెందిన తిప్పని సతీష్‌కుమార్‌గౌడ్ సాయంత్రం తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు పై నుండి మోకు జారడంతో కింద పడ్డాడు. దీంతో అక్కడే ఉన్న తోటి గీతా కార్మికులు బుర్ర రవీందర్‌గౌడ్,గంగారం శ్రీనివాస్‌గౌడ్,కోళ్ల మొగిలి గౌడ్,తిప్పని వెంకటేశం గౌడ్,హుటాహుటిన మంథని గవర్నమెంట్ హాస్పటల్‌కు తరలించారు. అదృష్టవశాత్తు ప్రాణాలకు ఎలాంటి ప్రాణాపాయం లేదని వైద్యులు తెలిపారు. తిప్పన సతీష్‌గౌడ్‌ను



ప్రభుత్వ పరంగా ఆదుకోవాలని గౌడ సంఘం నాయకుల కోరుతున్నారు.

# కాంగ్రెస్ కృతజ్ఞతలేని పార్టీ



### - కాంగ్రెస్‌కు పునర్జీవమందించిన పివిని విస్మరించారు

### - తెలంగాణ బిడ్డగా పివికి శతజయంతి ఉత్సవాలు నిర్వహించిన ఘనత కెసిఆర్‌దే

### : పివి విగ్రహాన్ని ఆవిష్కరించిన కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (మనం న్యూస్)ః కాంగ్రెస్ కృతజ్ఞత లేని పార్టీ అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు. అచేతనావస్థలో ఉన్న కాంగ్రెస్ పార్టీకి పునర్జీవనమందించిన మాజీ ప్రధాని పివి.నరసింహారావు చేసిన సేవలను విస్మరించడమే కాకుండా, ఆయనను మరిపించే కుట్రలకు పాల్పడింది కాంగ్రెస్ పార్టీయేనని ఆరోపించారు. అత్యంత క్లిష్టమైన పరిస్థితుల్లో దేశ ఆర్థిక వ్యవస్థను సమూలంగా మార్చి గాడిలో పెట్టిన మహోన్నత వ్యక్తి పివి అని కొనియాడారు. సోమవారం నిజామాబాద్ బోర్గాం (పి )చౌరస్తా వద్ద బ్రాహ్మణ సమాజం ఏర్పాటు చేసిన పివి.నరసింహారావు విగ్రహాన్ని ఆయన కుమార్తె ఎమ్మెల్సీ వాణి దేవి, కుమారుడు ప్రభాకర్ రావు తో కలిసి కవిత ఆవిష్కరించారు. అనంతరం కవిత మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ చేసిన ఘనకార్యాల వల్ల దేశ ఆర్థిక పరిస్థితి మొత్తం కుదేలైన సందర్భంలో పీవీ నరసింహా రావు ప్రధాన మంత్రిగా బాధ్యతలు చేపట్టారని తెలిపారు. విపత్కరమైన పరిస్థితుల్లో ఉన్న బంగారం కుదవపెట్టి అన్నమోరామచంద్ర అనుకుంటున్న క్లిష్టసమయంలో పీవీ తన మేధో సంపత్తితో ఆలోచన చేసి ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టారని వివరించారు. ఆర్థికవేత్త అయిన మన్మోహన్ సింగ్ ను ఆర్థిక మంత్రిగా నియమించుకొని కొత్త ప్రయోగాలకు పూనుకున్నారని, ప్రపంచవ్యాప్తంగా ఉన్న బహుళజాతి కంపెనీల నుంచి పెట్టుబడులు ఆకర్శించేందుకు ధైర్యంగా చర్యలు తీసుకున్నారని తెలిపారు. ఆనాడు పివి అనుసరించిన విధానాల వల్ల ఈ రోజు లక్షలాది మంది బిడ్డలకు ఉద్యోగాలు వచ్చాయని, కోట్లాది కుటుంబాలు దారిద్ర్య రేఖ నుంచి పైకి ఎగబాకాయన్న విషయం భారత దేశంలో ఎప్పటికీ మర్చిపోదని స్పష్టం చేశారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ బిడ్డను గుర్తించకపోతే సిఎం కెసిఆర్ పట్టుదలతో శతజయంతి ఉత్సవాలను నిర్వహించారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా శతజయంతి ఉత్సవాలు జరిగాయని, పివి ఆలోచనా విధానాన్ని ఒక ఉద్యమంలా ప్రతీ తెలంగాణ బిడ్డ గుండెకు తట్టేలా చాటిచెబుతామని, ప్రపంచానికి పీవీ స్ఫూర్తిని పంచుతామన్నారు. పివి నరసింహా రావు విగ్రహం ఏర్పాటుతో నిజామాబాద్ కు కొత్త కళ వచ్చిందన్నారు. తెలంగాణ నుంచి ఎదిగి దేశానికి ఎంత సేవ చేశారో అందరికీ తెలుస్తుందని, నూతన ఉత్సాహం వస్తుందని చెప్పారు. పివి నరసింహా రావు అది చేశారు ఇది చేశారు అని మాట్లాడుతూంటే మనం చేయాల్సిందే ఇంకా చాలా ఉంది అన్న బాధ్యతను ఈ సమావేశం గుర్తు చేసిందని అన్నారు. సహజంగా తెలంగాణ వాళ్ల చేసింది చెప్పుకోడానికి కొంత తటపటాయిస్తారని, పీవీ నరసింహా రావు కూడా అంతేనన్నారు. పీవీ 14 భాషల్లో మాట్లాడడం అంటే మామూలు మేధో సంపత్తికాదని కొనియాడారు. అంత మేధో సంపత్తి ఉన్న సరే పట్వారిగా ఉన్నప్పుడు ఎలా ఉన్నారో దేశ ప్రధాన మంత్రిగా ఉన్నప్పుడు అలానే ఉన్నారని గుర్తు చేశారు. ఆహార్యంలో కూడా ఎటువంటి మార్పు లేదని స్పష్టం చేశారు. పదవి వస్తే ఉప్పొంగిపోవద్దని, పదవి ఎదిగినా కొద్దీ ప్రజల తలలో నాలికలా ఉండి ప్రజల బాధలను తెలుసుకోవాలని సీఎం కేసీఆర్ చెబుతుంటారన్నారు. కేంద్రంలో విద్యా శాఖ మంత్రిత్వ శాఖను మానవ వనరుల శాఖ మంత్రిత్వ శాఖగా మార్చి అత్యద్భుతమైన కొత్త పద్ధతులను ప్రవేశపెట్టారని తెలిపారు. పివి నరసింహా రావు ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మొట్టమొదటి సాంఘీక సంక్షేమ పాఠశాలలను సర్వేల్ లో ప్రారంభించారని గుర్తు చేశారు. ఆ స్ఫూర్తితో కేంద్ర మానవ వనరుల శాఖ మంత్రిగా దేశవ్యాప్తంగా నవోదయా విద్యాలయాలను పాఠశాలలను ఏర్పాటు చేశారని, దాంతో లక్షాలాది మంది మేధావులు తయారయ్యారని చెప్పారు. దేశంలో లక్షాలది మందికి తెలంగాణ బిడ్డచేత చదువు ప్రారంభమయ్యిందంటే మనందరం గర్వపడాలన్నారు. పివికి 65 ఏళ్ల వయస్సు నిండిన తర్వాత దేశానికి కంప్యూటర్లు వస్తే తన కోసం, తాను పది మందికి పనికి రావడం కోసం కంప్యూటర్ వాడకాన్ని నేర్చుకున్నారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే గణేష్ గుప్తా, నిజామాబాద్ జిల్లా పరిషత్ చైర్మన్ దాదన్న గారి విఠల్రావు, బిఆర్ఎస్ నాయకులు మహేష్ బిగాల, మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్ పాల్గొన్నారు.

# నిజామాబాద్



## ప్రారంభానికి ముస్తాబైన ఐటి హబ్

### - ఈ నెల 9న ఘనంగా ప్రారంభిస్తాం

### - జిల్లా యువతీ యువకులకు మంచి భవిష్యత్తు

### -ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 7 (మనం న్యూస్): నిజామాబాద్ జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఐటి హబ్‌ను ఈ నెల 9న ప్రారంభించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తెలిపారు. దీని ఆవిర్భావంతో జిల్లాలోని యువతీ, యువకులకు ఉద్యోగాలు లభించి, మంచి భవిష్యత్‌కు నాంది పడనుందన్నారు. సోమవారం ఐటి హబ్‌లో ఎమ్మెల్యేలు బిగాల గణేష్ గుప్తా, బాజిరెడ్డి గోవర్ధన్‌లతో కలిసి కవిత విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 750 సీట్లతో ఐటి హబ్ ఏర్పాటు చేసినట్లు, ఇందులో100 సీట్లు టాస్క్ ద్వారా కేటాయించనున్నట్లు తెలిపారు. టాస్క్ ద్వారా విద్యార్థులకు వివిధ రంగాల్లో శిక్షణ అందిస్తారన్నారు. మంత్రి కెటిఆర్ కృషి తో 540 కంపెనీలు టాస్క్ తో ముందుకు సాగుతున్నాయని తెలిపారు. మొదటి విడత ఇంటర్వ్యూ లో 13వేల మంది అభ్యర్థులు హాజరు కాగా 254 మంది ఎంపికైనట్లు కవిత తెలిపారు. ఈ నెల 29 న మరో జాబ్ మేళా నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఇందులో 52 అంతర్జాతీయ ప్రఖ్యాత కంపెనీ లు పాల్గొని, ఇక్కడి యువత కు అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. ఈ ఉద్యోగాల్లో వికలాంగుల అభ్యర్థులు కోసం 5 శాతం రిజర్వేషన్ కేటాయిస్తున్నట్లు పేర్కొన్నారు. వికలాంగ విద్యార్థులకు 10 వ తరగతి చదివి డ్రాప్ అవుట్ అయిన వారు టాస్క్ ద్వారా కల్పిస్తున్న శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని కవిత సూచించారు. అర్బన్ ఎమ్మెల్యే బీగాల గణేష్ గుప్తా మాట్లాడుతూ యువతకు భవిష్యత్తు బాట చూపేందుకు ఐటి హబ్‌ను అందుబాటులో తేవడం జరిగిందన్నారు. ఎంతో ఆధునిక హంగులతో ప్రపంచంలో ఉన్న ఐటీ సంస్థలకు దీటుగా ఐటి భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ప్రపంచంలో ఉన్న సుమారు 58 ప్రఖ్యాత సంస్థలతో ఒప్పందాన్ని కుదర్చుకొని జిల్లా యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు రంగం సిద్ధం చేశామన్నారు. జిల్లాలోని యువతీ యువకులకు మరిన్ని ఉద్యోగస్తులు కల్పించేందుకు మరో ఐటి హబ్బు నిర్మాణం చేపట్టేందుకు ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తో చర్చలు జరిపి మరో ఐటి హబ్ మంజూరు చేసేందుకు ఐటి శాఖ మంత్రి తో పాటు నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ తో పాటు వివిధ రంగాలకు సంబంధించిన కంపెనీల ప్రతినిధులతో చర్చలు జరిగే విధంగా కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఐటీ హ బ్‌లో పనిచేసే యువతీ యువకులకు ఉద్యోగ భద్రత దృష్టిని పరిగణలోకి తీసుకొని వారికి ఆర్టీసీ సంస్థ ద్వారా ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత తో పాటు పీఎఫ్ ఈఎస్ఐ సౌకర్యాలు కలిగే విధంగా కృషి చేయడం కాకుండా ప్రత్యేకంగా పిఎఫ్ ఆసుపత్రిలో వంద పడకల ఆసుపత్రిని తీర్చిదిద్దేందుకు సర్వం సిద్ధం చేస్తామన్నారు. ఈ సమావేశంలో జడ్పీ చైర్మన్ దాదన్నగారి విట్టల్ రావు, ఇంటర్నేషనల్ జాగృతి కన్వీనర్, ఎన్నారై ఐటి హబ్ ఉపాధ్యక్షులు మహేష్ బిగాల, నుడా చైర్మన్ ప్రభాకర్ రెడ్డి, ఎస్సే అలీమ్‌తోపాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## డబుల్ బెడ్ రూమ్‌ల పేరిట మోసం



బోధన్, ఆగస్టు 7 (మనం న్యూస్)ః గత తొమ్మిదేళ్లుగా ప్రజలకు రెండు పడక గదుల ఇళ్లు ఇస్తామంటూ ప్రజలను ఎమ్మెల్యే మోసం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. సోమవారం బోధన్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నాయకులు పాండు ఫారంలో నిర్మించిన డబల్ బెడ్రూం ఇళ్ళను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రెండు పడక గదుల ఇళ్లు అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారాయన్నారు. నిర్మాణాలు అసంపూర్తిగా, నాసిరకంగా ఉన్నాయని అన్నారు. బోధన్ నియోజకవర్గంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేని ఎమ్మెల్యే వెంటనే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఎన్నికల స్టంట్ మాత్రమే అని వాటి పేరు మీద ఓట్లు రాబట్టుకోవాలని చూస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే వాటి స్థానంలో నాణ్యమైన డబల్ బెడ్ రూములు కట్టి ప్రజలకు అందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ యూత్ ప్రెసిడెంట్ తలారి నవీన్, జిల్లా మైనార్టీ సెల్ వైస్ చైర్మన్ బడు, నాయకులు కలిం, సాయి కృష్ణ, సాయిలు, హైమద్, ఇనాయత్ అలీ, రిజ్వాన్, వహీద్, మున్నా పాల్గొన్నారు.



## అదనపు బస్సు కోసం డిఎంకు వినతి

బోధన్, ఆగస్టు 7 (మనం న్యూస్)ః విద్యార్థులకు సౌకర్యంగా ఉండే విధంగా సాలూర రూట్‌లో అదనంగా మరో బస్సును నడిపించాలని కోరుతూ భారతీయ విద్యార్థి సేన నాయకులు సోమవారం బోధన్ డిపో మేనేజర్ శ్రీనివాస్ కు వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బోధన్ నుండి సాలూర మీదుగా సుంకిని వరకు వెళ్లి బోధన్ వస్తున్న బస్సులో దాదాపు 10 గ్రామాలకు చెందిన విద్యార్థులు బోధన్‌లో విద్యాభ్యాసం కోసం ప్రయాణించాల్సి ఉంటుందన్నారు. ఈ రూట్‌లో ఒకే బస్సు నడిపిస్తుండడం వల్ల విద్యార్థులు కిక్కిరిసి ప్రయాణించాల్సి వస్తుందని, దీనివల్ల కాలేజీ, స్కూల్‌కు వెళ్లే విద్యార్టినులతో పాటు మహిళలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. విద్యార్థుల అసౌకర్యాన్ని దృష్టిలో పెట్టుకొని అదనంగా మరొక బస్సును నడిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బివిఎస్ బోధన్ పట్టణ అధ్యక్షులు కస్ప లింగం, ఉపాధ్యక్షుడు చిక్కం ప్రవీణ, సాలూర మండల ఇన్చార్జ్ సిద్ధార్థ, నాయకులు గణేష్, ఆకాష్, శుభం, వికాస్, శివ, కార్తీక్, సన్నీ పాల్గొన్నారు.